www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -230 ఆదివారం 23 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# విశ్వ వ్యాప్త ప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

## రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు

మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము

బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం

మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు

ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం

**శ్రీ సత్యసాయి నవంబర్ 22ప్రజావినికిడి:** శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో...



# ప్రపంచ అభివృద్ధికి మోదీ కొత్త దారి!

జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..




జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం

సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన

ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం

డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు

ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన

జొహాన్నెస్‌బర్గ్ **నవంబర్ 22ప్రజావినికిడి:** దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ) ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. మిగతా 2లో...



# ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త చైర్మన్లు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ

వివిధ సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు ప్రాధాన్యత

పలు అభివృద్ధి, సంక్షేమ సంస్థలకు కొత్త సారథులు

2లో.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు...

లొంగిపోయిన వారిలో కీలకనేత ఆజాద్

వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు

మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు

లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ

**నవంబర్ 22ప్రజావినికిడి:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం రూ.1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. మిగతా 2లో...



# పక్కపక్కనే జగన్, కేటీఆర్

పక్కపక్కనే కూర్చుని ముచ్చటించుకున్న జగన్, కేటీఆర్

ఇద్దరు కలిసి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు వైరల్

కేటీఆర్ చెబుతుంటే వింటూ కూర్చున్న జగన్

బెంగళూరు **నవంబర్ 22ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకే వేదికపై కలుసుకున్నారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో వీరిద్దరు పాల్గొన్నారు. పక్కపక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించారు. కేటీఆర్ ఏదో చెబుతుండగా జగన్ వేడుకను తిలకిస్తూ విన్నారు. మిగతా 2లో...





## తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు : రేవంత్ రెడ్డి

అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి

తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర

ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు

హైదరాబాద్, **నవంబర్ 22ప్రజావినికిడి:** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక మిగతా 2లో...





## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

రిజర్వేషన్లపై జీవో విడుదల

గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో

50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు

రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు

**నవంబర్ 22ప్రజావినికిడి:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు మిగతా 2లో...

## శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘం

2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్

ప్రధాని వల్లే భారత్ గ్లోబల్ లీడర్: సీపీ రాధాకృష్ణన్



# రెండేండ్ల విజయోత్సవాలు ప్రతిబించేలా..

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

తెలంగాణ పారిశ్రామిక విధానంపై సమగ్ర ప్రకటన

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,**నవంబర్ 22ప్రజావినికిడి::** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో...

# విశ్వ వ్యాప్త ప్రేమకు ప్రతిరూపం

(మొదటి పేజి తరువాయి)

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

**బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ద




సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రెండేండ్ల విజయోత్సవాలు ప్రతిబించేలా..

(మొదటి పేజి తరువాయి)

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు.

# శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘం

## 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ : ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్,సీపీ రాధాకృష్ణన్







**నవంబర్ 22ప్రజావినికిడి:**

శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్-1 స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో నేటి పట్టభద్రులు కీలక భాగస్వాములు కానున్నారని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో గత మూడు రోజులుగా దేశంలోని అత్యున్నత స్థాయి ప్రముఖులు పాల్గొనడం, బాబా ఎంతటి శక్తిమంతులో తెలియజేస్తోందన్నారు.ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి విద్యాసంస్థల్లో కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత మరే యూనివర్సిటీలోనూ కనిపించవు. స్నాతకోత్సవంలో విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణతో నేలపై కూర్చోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఇంత పెద్ద ఎత్తున ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయం. ఎంతమందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది కాకుండా, ఎంతమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయడం అభినందనీయం" అని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేస్తోందని రాధాకృష్ణన్ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచం చెప్పేది భారత్ వినేది, కానీ ఇప్పుడు భారత్ చెప్పేది ప్రపంచం వింటోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇన్నోవేషన్లకు కేంద్రంగా, సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా ప్రధాని మోదీ దేశాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కోవిడ్ టీకాలను మన దేశం కనుగొనడమే కాకుండా, 100కు పైగా దేశాలకు ఉచితంగా అందించిందని గుర్తుచేశారు. ఈ సహాయానికి కృతజ్ఞతగా ఒక దేశాధ్యక్షుడు ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించిన సంఘటనను ఆయన ఉదహరించారు. భారతమాత శక్తిమంతమైనదే కాదు, దయ కలిగినదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. కోవిడ్ టీకాలను వ్యాపారంగా చూడకుండా మానవతా దృక్పథంతో అందించడం వల్లే మోదీ గ్లోబల్ లీడర్‌గా ఎదిగారని స్పష్టం చేశారు.

పట్టాలు అందుకున్న విద్యార్థులే భవిష్యత్ లీడర్లని ఉప రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి లోకేశ్ రాజకీయాల్లోకి రావాలని సూచించినప్పుడు విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన చూస్తే, వారిలో నాయకత్వ లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. సత్యసాయి బాబా సూత్రాలను, సిద్ధాంతాలను దేశ విదేశాలకు తీసుకెళ్లాల్సిన బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులేనని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజానికి డ్రగ్స్ అతిపెద్ద సవాలుగా మారిందని, 'నో టూ డ్రగ్స్' అంటూ యువత పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని కోరారు. మంచి ఫలితాలు సాధించాలంటే పరిశోధన (రీసెర్చ్) రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# పక్కపక్కనే జగన్, కేటీఆర్

(మొదటి పేజి తరువాయి)

ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వారిద్దరు కలిసి బయటి నుంచి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ అధికారంలో కొనసాగింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి టర్మ్ తెలుగుదేశం, రెండో టర్మ్ వైసీపీ ప్రభుత్వాలు పాలించాయి. ఈ క్రమంలో 2019 నుంచి ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు కొనసాగాయనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాయి. ఇటీవల కేసీఆర్ పై, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై జగన్ సానుకూల వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరు ఒక వేడుకలో కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ప్రపంచ అభివృద్ధికి మోదీ కొత్త దారి!

(మొదటి పేజి తరువాయి)

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు.మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు.రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు.అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

(మొదటి పేజి తరువాయి)

అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది.ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన

# 37 మంది మావోయిస్టులు...

(మొదటి పేజి తరువాయి)

లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు.

మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు.37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపై రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని వారికే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే లొంగిపోయిన తెలంగాణ మావోయిస్టులకు ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని అందజేస్తామని తెలిపారు.మిగిలిన మావోయిస్టులు కూడా త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారని, వీరంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన అన్నారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లు

**నవంబర్ 22ప్రజావినికిడి:**

ఆంధ్రప్రదేశ్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు మొత్తం 11 సంస్థలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**నియమితులైన ఛైర్మన్ల జాబితా**

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్: కల్యాణం శివశ్రీనివాసరావు, ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్: సత్యనారాయణ రాజు ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్: విక్రమ్,ఉర్దూ అకాడమీ: మౌలానా షిబిలీ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్: రామ్‌ప్రసాద్,పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా): మధుబాబు ,స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: శంకర్‌రెడ్డి కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ కార్పొరేషన్: మిన్నప్ప,స్టేట్ షేక్, షీక్ వెల్ఫేర్ కార్పొరేషన్: ముక్తియార్ భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: వెంకటేశ్వరరాజు, పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: వీరభద్రరావు

# తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు

## అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నవంబర్ 22ప్రజావినికిడి:**




తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు.అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.

# శంషాబాద్ లో బస్టాండ్ ఎదుట ఉన్న వైన్స్ షాపుని తొలగించాలని విద్యార్థులు ధర్నా..

**ఇక్కడ మరో దిశ లాంటి ఘటన జరగకముందే ఈ వైన్స్ ని తొలగించాలి.. -వైన్స్ వల్ల విద్యార్థులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు..**

**విద్యార్థులకు స్వచ్ఛందంగా మద్దతు పలికిన సామాజిక వేత్త కందకట్ల సిద్దురెడ్డి..**






**ప్రజావినికిడి (శంషాబాద్):**నవంబర్ 22,శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని షాద్‌నగర్ వైపు వెళ్లే బస్టాప్ సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ వైన్ షాపుని వెంటనే తొలగించాలని ఏబీవీపీ,భజరంగ్ ధళ్,విశ్వహిందు పరిషత్ ఆద్వర్యంలో విధ్యార్థులతో ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త కందకట్ల సిద్దురెడ్డి స్వచ్ఛందంగా పాల్గొని మద్దత్తు పలికారు. ఈసందర్భంగా సిద్దు రెడ్డి మాట్లాడుతూ,శంషాబాద్ లోని బస్టాండ్ వద్ద ఉన్న బీఎండబ్ల్యూ వైన్స్ వల్ల కాలేజీ పిల్లలు మహిళలకు రక్షణ లేకుండా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అందుకని కొందరు వ్యక్తులు లాభాపేక్షతో ఈ వైన్ షాప్ కొనసాగుతున్నారు. ఇక్కడ మరో దిశ లాంటి ఘటన జరగకుండా మరో మహిళకు అన్యాయం జరగకుండా వుండాలంటే అధికారులు ఈ వైన్ షాపుని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎబీవీపీ నాయకులు ప్రదీప్ మాట్లాడుతూ,విద్యార్థులకు అన్యాయం జరగకుండా వెంటనే బంగారు మైసమ్మ వైన్ షాప్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏబీవీపీ ఆద్వర్యంలో భారీ ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ భజరంగ్ ధళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# భూమి అమ్మాలంటూ కొన్ని రోజులుగా బెదిరింపులు..

**భూమి అమ్మనందుకే వైన్ షాప్ తొలగించాలని విద్యార్థులతో ధర్నాకు దిగిన సిద్దు రెడ్డి..**

**పోలీసులు రక్షణ కల్పించాలని కుందేళ్ళ సిద్దులు డిమాండ్..**



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):నవంబర్ 22,**
కందగట్ల సిద్ధి రెడ్డి నన్ను బెదిరిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని శంషాబాద్ వాసి కుందేళ్ళ సిద్ధులు అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం కుందేళ్ళ సిద్ధులు మాట్లాడుతూ, శంషాబాద్ బస్టాండ్ వద్ద ఉన్న బీఎండబ్ల్యూ వైన్ షాప్ స్థలాన్ని తనకే అమ్మాలని గత కొన్ని రోజులుగా కందగట్ల సిద్దు రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తు బెదిరిస్తున్నారని కుందేళ్ల సిద్ధులు అన్నారు.అందులో భాగంగానే ఏబీవీపీ విద్యార్థులను రెచ్చగొట్టి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు.కందకట్ల సిద్ధి రెడ్డి నుంచి నాకు ఆపద పొంచి ఉన్నందున పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నాను అన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రధానం

## :ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**5 కోట్ల తో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి భూమి పూజ..**

**ఎయిర్ పోర్టు కాలనీ- కొత్వల్ గూడ కు బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..**





**ప్రజావినికిడి (శంషాబాద్):నవంబర్ 22,**ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రధానం అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది.శంషాబాద్ మున్సిపాలిటీలో హెచ్ఎండీఏ నిధులు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆసుపత్రి భవనానికి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు.ఎయిర్పోర్ట్ కాలనీ నుండి కొత్వాల్ గూడ వరకు ఐజీఆరెస్ నిధులతో వేయనున్న కీలకమైన బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రధానం అని అన్నారు. హెచ్ఎండిఏ నిధులు రూ.5 కోట్లతో నిర్మితమవుతున్న 50 పడకల నూతన ఆసుపత్రి భవనం పూర్తయితే,శంషాబాద్ మరియు చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే,చిన్న చిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు తప్పుతుంది. రూ.1.95 లక్షల నిధులతో నిర్మించనున్న ఎయిర్పోర్ట్ కాలనీ కొత్తవాలగూడ బీటీ రోడ్డు ఈ రహదారి ప్రజల రాకపోకలను సులభతరం చేస్తుందని,ప్రాంతాల మధ్య అనుసంధానతను పెంచుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు,కౌన్సిలర్లు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ బ్యానర్ పై వనజీవి రామయ్య బయోపిక్



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ బ్యానర్ పై వనజీవి రామయ్య బయోపిక్ ను నిర్మిస్తున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఫౌండర్, నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్ డైరెక్టర్ వేముగంటి లు తెలిపారు.పద్మశ్రీ వన జీవి రామయ్య డాక్యుమెంటరీ ఫిలిం ను ప్రకృతి పరిరక్షణ కోసం వనజీవి రామయ్య చేసిన సేవలను ఫిలింలో చుపియబోతున్నామని వారు వెల్లడించారు. పకృతికి వనజీవి రామయ్య ఉన్న బంధాన్ని ఈ ఫిలింలో క్లుప్తంగా చూపించనున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం షూటింగు ఖమ్మం జిల్లాలో వనజీవి రామయ్య డాక్యుమెంటరీ ఫిలిం చిత్రీకరణ జరుగుతుందని వారు పేర్కొన్నారు.వంశీ రామయ్య బయోపిక్ లో ప్రముఖ హీరో బ్రహ్మాజీ వనజీవి రామయ్య పాత్రను పోషిస్తున్నట్లు వారు తెలిపారు.మ్యూజిక్ బి.మోహన్,గేయ రచయిత ఘనమాది, కెమెరా రమణ లు ఉన్నారని తెలిపారు. ఈ బయోపిక్ లోనటీనటులుగా బ్రహ్మాజీ నాగరాణి,జ్యోగిని శ్యామల ప్రభావతి, సిద్ధిపేట తిరుపతి,డా. కళా రంగ,కేఎల్ఎం వెంకట్,పైడిపల్లి, చైతన్య వేణు గోపాల్, రవీంద్రనాథ్, నారాయణ గుడిటి చిన్నరావు సుభాష్, సింగర్ దివాకర్ లు నటిస్తున్నారని తెలిపారు.

# దేనికి విజయోత్సవాలు

**ఏం మొహం పెట్టుకొని ఎలక్షన్లు :బిజెపి రాష్ట్ర నాయకురాలు మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్..**

**మహాలక్ష్మి ఫ్రీ బస్సు మినహా ఇంతవరకు పూర్తికానిఆర్గారంటీలు.**

**500 సిలిండర్ ఏది. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఎక్కడ పోయింది.**

**ఆసరా పెన్షన్ 4 వేలకు ఎప్పుడు పెంచుతారు. తులం బంగారం ఏదీ**



**ప్రజావినికిడి,(మెట్టుగూడ):**
2500 ఆర్థిక సహాయం పై మండిపడుతున్న మహిళలు.రైతు భరోసా పైసలు ఎగ్గొట్టారు.బోనస్ పేరిట బోగస్ మాటలు. ఎరువుల కొరతతో క్యూ లైన్ లోనే ప్రాణాలు తీసుకుంటున్న రైతులు.రెండేళ్లుగా కాలేజీలకు10,000/- కోట్లు రియంబర్స్మెంట్ పెండింగ్..ప్రజలకు ఎన్ని బూటకపు మాటలు చెప్పి ఏ విధంగా సంబరాలు చేసుకుంటుంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ఎలక్షన్లకు పోతుంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ పెట్టుబడులకు వేదికగా మారుతుందని పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి తప్ప ఆచరించడం లేదు పెట్టుబడులు తెచ్చి దీన్ని డెవలప్ చేశారు. విద్యాపరంగా డెవలప్ చేశారా పథకాలు ఏమైనా డెవలప్ చేశారా లేకపోతే ఐటి కంపెనీ కట్టించి ఉద్యోగాలు భర్తీ చేశారా దీనిలో చేశారు. ప్రజలకు ప్రభుత్వం మోసం చేసుకుంటూనే వచ్చిందిఎలక్షన్స్ పోయే ముందు ప్రజల కు కూడా చిన్న విజ్ఞప్తి ఎందుకంటే ఇన్ని సంవత్సరాలుగా చూస్తూ ఉన్నా మనందరం అన్ని ప్రభుత్వాలు చూసాం కానీ వారి పదవులు కాపాడును తప్ప మరి ప్రజలకు చేసింది ఏమీ లేదు కానీ ఇకనైనా ప్రజల్లో మార్పు వచ్చి ఎలక్షన్స్ ముందు కబుర్లతో మాయ చేస్తది ఎవరిని ఎన్నుకుంటే బాగుంటుందని ప్రజల చేత నిర్ణయించబడిన కాబట్టిప్రజలను ప్రజలే కాపాడుకోవాలి.ఆమె అన్నారు.

## బెంగాల్లోని రోహింగ్యా, బంగ్లాదేశ్ లను పంపడం

# కేవలం బిజెపికే సాధ్యం

## : డా.వై.రాజ్ కుమార్



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వెస్ట్ బెంగాల్, ముర్షిదాబాద్ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ ను వెంటనే అరెస్ట్ చేయాలని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా. వై.రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. 2026లో రాబోయే శాసనసభ ఎలక్షన్ లో ఓడిపోతామన్న భయంతో బెంగాల్లో బాబ్రీ మజీద్ నిర్మిస్తాను అనడం సిగ్గుచేటు అన్నారు.వెస్ట్ బెంగాల్లో టీఎంసీని గద్దె దింపడానికి ప్రజలు అలాగే బిజెపి కార్యకర్త దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు.వెస్ట్ బెంగాల్లో రోహింగ్యా అదేవిధంగా బంగ్లాదేశ్ లను పంపడం కేవలం బిజెపికే సాధ్యమని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు

**సూక్ష్మ పరిశీలనలో రంగారెడ్డి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**జిల్లా లోని కందుకూర్ మండలంలోని వైల్కుంట తాండాలో డిసెంబర్ 8,9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు శనివారం వేగంగా సాగాయి.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రాంగణాన్ని పరిశీలిస్తూ అధికారులకు కీలక సూచనలు చేశారు.సమ్మిట్ నిర్వహణకు జరుగుతున్న ప్రాథమిక పనులు,హెలిప్యాడ్ నిర్మాణం,వేదిక ఏర్పాట్లు,రవాణా సదుపాయాలు వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఓ చిన్నపాటి లోపం కూడా చోటుచేసుకోకుండా ప్రతి పని ప్రమాణాలకు లోబడి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ప్రతిష్టకు సంబంధించిన ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని నిర్వర్తించాలి.సమ్మిట్ విజయవంతం కావడం అందరి సమన్వయ పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఏసీపీ కె.వి. రాజు,తహశీల్దార్ గోపాల్,విద్యుత్ శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి.

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**బయ్యారం/ నవంబర్ 22ప్రజావినికిడి:**
బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ మైబుబి,వెలుగు ఏపిఎం తిరుమల్ సింగ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, పలువురు,ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల మహిళలకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించేందుకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు.ప్రభుత్వ పథకాల్లో భాగంగా మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు,500 లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యమే కల్పించామని, చీరల విషయంలో ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదనీ ఇది మన ఆత్మగౌరవం ప్రతి ఆడబిడ్డకు చీర అందుతుందన్నారు.మండలంలో అనారోగ్య కారణాలతో ఉన్నవారికి ప్రభుత్వం నుండి 29 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

# సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**దశనివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ఆర్యభట్ట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు అనంతరం పాఠశాలలోని విద్యార్థినీ,విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్‌ను సొంతంగా తయారు చేసిన ప్రదర్శనలో వాటి పనితీరును విద్యార్థులు గౌరవ కార్పొరేటర్ కు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్,శ్రీనివాస్,ప్రిన్సిపల్ మాధురి దేవి,ఝాన్సీ రాణి, అక్షయ,అక్షిత, ప్రియాంక,హెన్న, అంజలి,మౌనిక, శిల్పా,బాలమణి, అభిషేక్,మహమ్మద్ తదితరులు ఉన్నారు

# జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం నకు హాజరైన

## డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి - పాల్గొన్న సూపరిండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ ప్రభుత్వా ఆసుపత్రిలో జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం చివరి శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ,కే.లలితాదేవి ఆదేశానుసారం, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా వచ్చిన షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి నవజాత శిశువుల సంరక్షణ కార్యక్రమంలో కాంప్ అయినా తల్లులతో నవజాత శిశువుల సంరక్షణ గురించి తెలియజేశారు.నవజాత శిశువుల సంరక్షణ లో వెచ్చదనం అందించడం,పొడిగా ఉంచడం సున్నితమైన స్పర్శ ఇవ్వడం సరైన నిద్ర పద్ధతులను అనుసరించడం శిశువును శుభ్రంగా ఉంచడం వారిని సురక్షితంగా ఉంచడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలు.తల్లితండ్రులు తమ బిడ్డతో బంధాన్ని ఏర్పరుచుకోవడానికి శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహాయపడడానికి సరైన సంరక్షణ అవసరమని తెలియజేశారు.శిశువుల ఈ చలికాలంలో వెచ్చగా ఉంచాలని మరియు శిశువులకు సరైన దుస్తులు ధరింప చేయాలని,తద్వారా వారికి చలి వేయదని చెప్పారు.సున్నితమైన స్పర్శ శిశువును సున్నితంగా నిమ్మరడం లేదా కంగారు కేర్ (చర్మంతో చర్మాని అంటిపెట్టుకొని పెట్టుకోవడం) వంటి పద్ధతులు



శిశువును ప్రశాంతంగా ఉంచడానికి అలాగే వారి హృదయ స్పందన నియంతించడానికి సహాయపడుతారని తెలియచేశారు.శిశువు ఎల్లప్పుడూ వెనక్కి తిరిగి పడుకోబెట్టాలని ముఖ్యంగా నిద్రలో ఉన్నప్పుడు ముఖము మరియు తల తప్పకుండా చూసుకోవాలని తెలియజేశారు.శిశు శరీరాన్ని శుభ్రం చేయడానికి సాధా నీటిలో తడిపిన వెచ్చని గుడ్డను ఉపయోగించాలని,తేలిక పాటు సబ్బును ఉపయోగించినట్లయితే,అది చికాకు కలిగించకుండా చూసుకోండి అని చేతులు,కాళ్లు,చెవుల వెనక అలాగే చంకల వంటి మడతలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు.శిశువు 24 గంటల నుండి 48 గంటల లోపు మలవిసర్జన చేయకపోతే శిశువుకు తగినంత పాలు




అందడం లేదని అర్థం చేసుకోవాలి అని అప్పుడు వైద్యుడిని సంప్రదించాలని చెప్పారు.శిశువును పట్టుకున్నప్పుడు వేడి ద్రవాలు అదేవిధంగా వేడి ఆహార పదార్థాలు తీసుకెళ్లడం ప్రమాదకరమని చెప్పారు.శిశువుకు పుట్టిన అరగంటలోపే తల్లి పాలు తాపించాలని, మరియు 6 నెలలకు వరకు తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్,సివిల్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విజయలక్ష్మి,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ,డాక్టర్ ఎం విజయకుమార్,డాక్టర్ సెమినా నస్రిన్,డాక్టర్ ఆంజనేయులు మరియు ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు మొదలగున్న వారు పాల్గొన్నారు.

# 35వ జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఎంపిక..








**ప్రజావినికిడి,(నాగోల్):**
హైదరాబాద్ లోని అయ్యప్ప సొసైటీ మాదాపూర్ సిజిఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నవంబర్ 16 ఆదివారం రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ బండ్లగూడ లోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన భార్గవ్ తేజ్, మణిసాయి, రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుండి 7 వరకు మహారాష్ట్రలోని బద్లాపూర్ లో జరిగే 35వ జూనియర్ జాతీయస్థాయి త్రో బాల్ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాంరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపితే సామాజిక స్ఫూర్తిని కలిగిస్తాయని ఆటల పట్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సమాజంపై అవగాహన కలుగుతుందని ఈ సందర్భంగా కొనియాడారు.అంతే కాకుండా విద్యార్థులకు భవిష్యత్తులో క్రీడా విభాగంలో ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మమత వ్యాయామ ఉపాధ్యాయుడు గోపి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అదేవిధంగా జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# సి.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్-3 లో నూతన సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,కె.కె.ఎల్.గౌడ్,ఆనంద్ యాదవ్,అనిల్ కుమార్,చంద్రారెడ్డి,కుమార్,బాలరాజు గౌడ్,సురేష్ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,భారస పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్.ఓ.సిల పంపిణీ..

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో చెక్కులను స్వీకరించిన లబ్ధిదారులు..

**10,39,000 విలువగల ఎల్ఓసి, సియంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు.**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కుల పంపిణి.కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన అమరచింత టెండుల్కర్ రెడ్డికి 2లక్షలు అలాగే కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామానికి చెందిన అంబోజి పద్మమ్మ కు 3లక్షల ఎల్ఓసిలను అదేవిధంగా షాద్ నగర్ వివేకనంద కాలనీకి చెందిన మంగలి యాదమ్మ,నెహ్రూ కాలనీకి చెందిన దివ్య ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పోలమోని రమేష్ ,గౌనికాడి స్వరూప అలాగే దొడ్డి గడ్డ తండా కు చెందిన నేనావత్ హన్యా,చౌదర్ గూడ మండలం లచ్చంపేట గ్రామానికి చెందిన కావాలి నందిని,కొత్తూరు మండలానికి చెందిన కుమ్మరి యాదగిరి చారి మరియు కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాగాపురం సత్యనారాయణ గౌడ్,రాగాపురం అలివేలమ్మ,దత్తాయపల్లి గ్రామానికి చెందిన తట్టేపల్లి నిఖిల్ తేజ,కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల మల్లేష్,ఏక్లాస్కాన్ పేట్ గ్రామానికి చెందిన బాయికాని గోపాల్ నందిగామ మండల్ మొదల్ల గుడా గ్రామానికి చెందిన దారా మల్లయ్య,మజీద్ మామిడిపల్లికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ లకు మంజూరైనమంజూరైన 10,39,000/ విలువగల ఎల్ఓసి సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,మాజీ సర్పంచ్ హరి నాయాక్,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధ క్రిష్ణ,మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్,దతాయి పల్లి నాయకులు యాదయ్య బీఆర్ఎస్ నాయకులు బీమారం రాఘవేందర్ గౌడ్ హనుమంతు,బాలరాజ్,బిలాల్ రమేష్ గౌడ్,అన్వారీ రాజు,లింగం,దినేష్, మధు,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ అనలైస్ రివ్యూ ప్రోగ్రాం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణ కేంద్రంలోని మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యా ప్రమాణాలపై అనలైస్ రివ్యూ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోతిజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాస్టర్ మైండ్ చైర్మన్ డాక్టర్ సంగని రాజు మాట్లాడుతూ,ఏఐ వేగంతో మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే విద్య మాస్టర్ మైండ్ ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేల మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.స్కూల్ స్థాపన రోజునుంచే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 150 కి పైగా ప్రీమియం స్కూళ్లలో ఒకటిగా ఎదిగిన మాస్టర్ మైండ్‌కు,దుబాయ్‌లో జరిగిన వరల్డ్ స్కూల్ సమ్మిట్‌లో విజినరీ ఎడ్యుకేషన్ లీడర్ అఫ్ దా ఇయర్ ఇండియన్ కాంక్లీవ్ "బెస్ట్ చైర్మన్ అఫ్ దా ఇయర్ అవార్డు"లభించిందని డా.సంగని రాజు అన్నారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ,పాఠశాలలో 21రకాల స్కిల్స్ ఆధారిత ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నామని,షాద్‌నగర్ బ్రాంచ్‌కు ప్రత్యేక అవార్డు ద బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ సిబ్బంది కృషికి నిదర్శనమని,పాఠ్య ప్రణాళికలో సీబీఎస్సీ,ఐ సీ ఎస్సీ,స్టేట్,ఇంటిగ్రేటెడ్ సిలబస్‌లను సమన్వయం చేసి ప్రామాణికంగా అమలు చేస్తున్నామని వివరించారు.తాజా సాంకేతిక పరిజ్ఞానాలైన ఏ ఐ,చాట్ జిపిటి లను విద్యాబోధనలో భాగం చేస్తున్నామనీ, విద్యార్థులు ఏ పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనేలా 360 డిగ్రీ ఛాలెంజెస్ మోడల్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.విద్యార్థులు ఎలాంటి అవాంతరాలు ఎదుర్కొన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధికమించే విధంగా విద్యార్థులను బలపరుస్తున్నామని తెలిపారు.విలువలతో కూడిన విద్య, సంస్కారవంతమైన అభ్యాసం మాస్టర్ మైండ్ లక్ష్యమని స్పష్టం చేశారు.స్కూల్ అండ్ లైఫ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న వేల మంది ఉపాధ్యాయులకు నిరంతర మానిటరింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తూ బోధన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్,లావణ్య,మనోజ్,ఇంచార్జ్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్,ప్రిన్సిపాల్ జ్యోతిజ,అకాడమీడీన్ రమేష్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు మండలం అయోధ్యపూర్ తండాలో శనివారం శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది.ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భక్తి బలం ధైర్యానికి శ్రీ హనుమంతుడు ప్రతిబింబంగా నిలుస్తారని, హనుమంతుని పూజించేవారు సకల సంతోషాలతో జీవిస్తారని అభిప్రాయపడ్డారు. శ్రీరామ రక్షకుడిగా, లంక యుద్ధంలో తమ పరాక్రమాన్ని ప్రదర్శించి తన భక్తిని తన భక్తిని, బలాన్ని యావత్ విశ్వానికి తెలియజేసిన ఘనుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ధర్మం ఉన్నంతవరకు భక్తులకు రక్షణగా శ్రీ హనుమంతుడు నిలుస్తారని మన హిందూ ధర్మం చెబుతుందని, భజరంగబలి సేవలో తరిస్తే మనకు మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్యపూర్ తండాలో నూతన దేవాలయం నిర్మాణంతోపాటు శ్రీ హనుమంతుని విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్,నాయకులు రెడ్డి నర్సింలు,దర్గా రామచంద్రయ్య,పెంటనోళ్ళ యాదగిరి,గోపాల్ నాయక్,శేఖర్, రవి,సత్యం తదితరులు,స్థానిక నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం బోర్డు ఏర్పాటు కై
# ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన ఉద్యమకారులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీ ప్రొఫెసర్ కోదండరాం ని కలిసినారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావొస్తుంది కాబట్టి మీరు గ్రామీణ స్థాయిలో ఎంతోమంది ఉద్యమకారులు చాల మంది ఇబ్బంది లో ఉన్నరు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడానికి మీరు ఉద్యమకాల తరపున సహకరించాలని ప్రొఫెసర్ కోదండరామ్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి కోరినారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్,కల్లెం నరసింహారెడ్డి,ఆంజనేయులు ఆనంద రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరుకు చెందిన గురుకుల పాఠశాల బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో అద్దె భవనంలో నడుస్తున్న గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే,మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు.
తనిఖీ సందర్భంగా భవనంలోని సదుపాయాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి పరిస్థితులు పరిశీలించిన ఆమె, చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో కూడా కిటికీలకు అద్దాలు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.
అదేవిధంగా పాఠశాల ముందు పారుతున్న మురుగునీటి సమస్యను గమనించిన ఎమ్మెల్యే గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ లైన్‌కు భవన యజమాని మురుగునీటిని కలపకపోవడం వల్ల సమస్యలు పెరిగాయని తెలిపారు.సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలోని ఇతర వసతులపై కూడా ఆరా తీసిన ఆమె, విద్యార్థులతో





ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.తర్వాత ప్రిన్సిపాల్, మేనేజర్,భవన యజమానితో నిర్వహించిన సమావేశంలో,పది రోజుల్లోపే పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కఠిన ఆదేశాలు జారీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్నట్లు సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. విద్యారంగంపై సవతి తల్లి ధోరణి ప్రదర్శించడం ఆపాలని,600 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలను తక్షణమే అభివృద్ధి చేసే చర్యలు ప్రభుత్వము చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాల్చాలా సుదర్శన్ రెడ్డి,కోటగిరి జంగయ్య,శ్రీరాములు ముదిరాజ్,నరేష్ చారి,సుధాకర్ యాదవ్,దండు యాదయ్య,గడ్డం కృష్ణారెడ్డి,డి. లక్ష్మయ్య,బోయపల్లి శేఖర్ రెడ్డి,లోకసాని కొండల్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములు కఠిన నియమనిష్టలతో పూజలు చేస్తారని, వారికి అన్నదానం చేసిన దాతలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,గురుస్వామి గిరీషన్ నాయర్ తదితరులు ఈ పూజలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అంతకుముందు గురుస్వామి శ్రీ గిరీషన్ నాయర్ మొదటి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరపున వారిని సన్మానించారు. అదేవిధంగా అయ్యప్ప స్వాములకు భక్తులకు మొదటి రోజు వీర్లపల్లి గ్రామానికి చెందిన దాత శివకుమార్ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి,అగనూరు బస్వం,వన్నాడ ప్రకాష్ గౌడ్,మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, బాల్ రాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, గూనెల్లి రమేషప్ప, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్,శంకర్ గౌడ్,రోమియో రమేష్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్,జగన్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్,రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్,నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

### సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు లొంగవద్దు -హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్, **నవంబర్ 22ప్రజావినికిడి:**
సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సరికొత్త కార్యక్రమానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు. చార్మినార్ వద్ద నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ.. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ప్రతి శని, మంగళవారం గడపగడపకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చార్మినార్ వద్ద సైబర్ క్రైమ్‌పై అవేర్‌నెస్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించే ప్రయత్నం చేశామన్నారు. అవగాహన లేక చాలామంది సైబర్ నేరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే ప్రతి రోజు కోటి రూపాయలు సైబర్ నేరాల్లో పోగొట్టుకుంటున్నారని వెల్లడించారు. ఓటీపీ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దన్నారు. భయపడితే అది సైబర్ నేరస్తుల బలం అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయవద్దని.. అలా చేస్తే మిమ్మల్ని ట్రాప్ చేసి మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ సింబా పేరిట వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

### ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల



హైదరాబాద్,**నవంబర్ 22ప్రజావినికిడి:**బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి. బంగారం ధరలుగతం పోల్చుకుంటే శనివారం భారీగా పెరిగాయి. ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.
------

# వందేమాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచింది..





**ప్రజావినికిడి,(కొత్తూరు):**వందేమాతర గీతం వెలువడి 150 సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో కొత్తూరు మున్సిపాలిటీలో గల గవర్నమెంట్ స్కూల్లో కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవానికి ముఖ్య అతిధిగాబిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.వారితో పాటు షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అందే బాబయ్య,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్,మహబూబ్నగర్ బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్,మాజీ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజ్ చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ,ఇది కేవలం ఒక గీతం కాదని,ఇది భారత మాత గౌరవానికి ప్రతీక! అని అన్నారు.
ఇది మన స్వాతంత్ర్య పోరాట యోధుల రక్తంలో ఉత్సాహం నింపిన శక్తి! అని అన్నారు.బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రాసి,స్వాతంత్ర్య సమరంలో మన యోధులకు ప్రేరణనిచ్చారని అన్నారు.భగత్ సింగ్,సుభాష్ చంద్ర బోస్,వీర సావర్కర్ వంటి మహనీయులు "వందే మాతరం" నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించారని అన్నారు.కానీ ఈ రోజుల్లో కొంతమంది వందేమాతర గీతాన్ని ద్వేషిస్తున్నారని,ఈ గీతం అన్ని మతాల వాళ్ళను కలుపుకుంటూ పోతుందని అన్నారు.
వందేమాతరం గీతాన్ని ప్రేరణ గా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందు కొనసాగాలని అన్నారు.
ఇందులో భాగంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యులు బావండ్ల మాణిక్యం,బిజెపి సీనియర్ నాయకులు తుప్పర గణేష్ ,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్,ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్,కార్యదర్శి శివ,బిజెపి సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి,శ్రీశైలమప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రాక్ టౌన్ కాలనీలో స్మశానం ఏర్పాటుకు యత్నం..

## తక్షణం ఆపాలని కాలనీ వాసుల ఆందోళన..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నవంబర్ 22,**
ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీ లో ఓ సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రైవేటు వ్యక్తుల ప్లాట్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి
అక్రమంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను తక్షణం నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాక్ టౌన్ కాలనీ వాసులు ఆందోళనకు దిగారు.
రాక్ టౌన్ కాలనీ రోడ్ నెంబర్ మూడు లోని ఎంట్రన్స్ లో గల ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలు గత కొన్నేళ్లుగా వివాదాల్లో
ఉన్నాయి.ఇందులో కొన్ని ప్లాట్లను కొంతమంది ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కబ్జాచేసి ఆ స్థలం తమ ఖబరస్థాన్ ది అంటూ ప్రచారంలో పెట్టారు.ఇదే క్రమంలో తాజాగా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టారు. దీనికి జీహెచ్ ఎంసీ అధికారులు ముందు వెనక చూడకుండా అక్కడ టెండర్ పాస్ చేసి, నిధులు మంజూరు



చేశారు. అంతేకాకుండా ఆ స్థలంలో ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అవకాశం కల్పిస్తున్నారని కాలనీ వాసులు అందోళన వ్యక్తం చేసారు.వివాదాస్పద స్థలాల్లో వెనకా ముందు చూసుకోకుండా, కనీసం విచారణ చేయకుండా టెండర్ పాస్ చేసి,నిధులు ఎలా మంజూరు చేస్తారని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.కాలనీకి వెళ్లే రోడ్డు ప్రారంభంలోని ఇండ్ల మధ్యన ఇప్పటికే ఒక అక్రమ స్మశాన వాటిక నిర్వహిస్తూ శవాలను దహనం చేస్తున్నారని, దీంతో రాక్ టౌన్ కాలనీతో పాటు, పక్కనే ఉన్న రాక్ హిల్స్ వాసులు కూడా ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ విషయంపై కాలనీ వాసులు సంబంధిత అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, శవాల దహనాలు ఆగడం లేదు.ఇది ఇలా ఉండగానే,తాజాగా మరో సామాజిక వర్గం వారు స్మశాన వాటిక అంటూ కొత్త సమస్య సృష్టిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో పాటు కాలనీ లోపల బస్ స్టాప్ సమీపంలో మన్సూరాబాద్ కు చెందిన కొందరు స్మశాన వాటిక అంటూ మున్సిపల్ పార్కు స్థలాన్ని అక్రమించి అంత్య క్రియలు జరుపుతూ తమను ఇబ్బంది పెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రెండు స్మశానాలకు తోడుగా ఇంకో కొత్త స్మశానవాటిక ఏర్పాటుకు అధికారులే అవకాశం కల్పిస్తున్నారని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.ఈ అక్రమాలకు జీహెచ్ ఎంసీ అధికారులు తోడ్పాటు ఇవ్వడం పట్ల కాలనీ వాసులు




ఆగ్రహం వ్యక్తం చేశారు.జీహెచ్ ఎంసీ టెండర్,నిధుల మంజూరు విషయం తెలిసి కాలనీ ప్రతినిధులు కొంతం కొండల్ రెడ్డి,మామిడి సోమయ్య,వెంకట్ రెడ్డి,నరేష్ కుమార్, ఇంద్రా రెడ్డి,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులతో సహా దాదాపు యాభై మంది కాలనీ వాసులు శనివారం ఉదయం వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి నిరసన ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు జీహెచ్ ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి జోనల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చారు.స్మశాన వాటిక విషయంలో వెంటనే జోక్యం చేసుకొని తక్షణం టెండర్ రద్దు చేయాలని కాలనీ వారు విజ్ఞప్తి చేసారు.

# సున్నం చెరువు పునరుద్ధరణలో తొలగిన అడ్డంకి

## ఎఫ్‌టిఎల్‌లో ఉన్న గుడి, ప్రార్థనా స్థలం తరలింపునకు ఓకే

హైదరాబాద్, **నవంబర్ 22ప్రజావినికిడి:**
హైదరాబాద్‌లోని సున్నం చెరువు పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్న హైడ్రా అధికారులు శనివారం స్థానికులతో కీలక సమావేశం నిర్వహించారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆంజనేయస్వామి గుడి, ముస్లింల ప్రార్థనా స్థలం 'చిల్లా' మార్పు గురించి ఇరుపక్షాల అభిప్రాయాలను హైడ్రా కమిషనర్ స్వయంగా నివాసితులతో మాట్లాడి తెలుసుకున్నారు. చెరువు పునరుజ్జీవనంలో భాగంగా ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలను గట్టు వైపు మార్చాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించగా, రెండు వర్గాల స్థానికులూ ఈ నిర్ణయానికి అంగీకారం తెలిపారు. సున్నం చెరువు కూడా హైడ్రా చేపట్టిన ప్రధాన పునరుద్ధరణ ప్రాజెక్టుల్లో ఒకటిగా ఉన్నందున, చెరువు అసలు పరిమితిని కాపాడటం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ఆక్రమణలను తొలగించడం వంటి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ ప్రక్రియలో ఆంజనేయుని గుడి, చిల్లా ఎఫ్‌టీఎల్‌లోకి వస్తుండటంతో, వాటి పునర్వ్యవస్థీకరణపై గత కొంతకాలంగా సమీక్ష జరుగుతోంది. శనివారం జరిగిన ఈ సమాలోచనలో




ఇరువర్గాల నివాసితులు పూర్తిగా సహకరిస్తామని హైడ్రాకు హామీ ఇవ్వడం ద్వారా పెండింగ్‌లో ఉన్న సమస్యకు తెరపడింది. పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా ముందుకు సాగేందుకు ఈ అంగీకారం ఎంతో సహాయకారి అవుతుందని హైడ్రా అధికారులు తెలిపారు. చెరువు భద్రత, అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యల్లో ప్రజల సహకారం అత్యంత కీలకమని కమిషనర్ సమావేశంలో పేర్కొన్నారు.

--------------

## స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందజేత



**అనంతగిరి: నవంబర్ 22ప్రజావినికిడి:**ఇందిరా మహిళా శక్తి పథకం కింద కోదాడలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాలకు ఉచితంగా చీరలు అందించడం సంతోషకరమని, గత ప్రభుత్వంలో నాణ్యమైన చీరలు అందలేదని అన్నారు. మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

### హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

ఇంఫాల్, **నవంబర్ 22ప్రజావినికిడి:**ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ



చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

### రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ





హైదరాబాద్,**నవంబర్ 22ప్రజావినికిడి:**హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷-మకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

-------------

## హైదరాబాద్‌లో నకిలీ లేడీ ఖాకీని పట్టివేత

### పోలీస్ డ్రెస్‌లో ఏకంగా విఐపి డ్యూటీ

హైదరాబాద్,**నవంబర్ 22ప్రజావినికిడి:)**హైదరాబాద్‌లో నకిలీ ఖాకీ వ్యవహారం వెలుగుచూసింది. జీడిమెట్ల పోలీసు పరిధిలో నకిలీ లేడీ కానిస్టేబుల్‌గా వ్యవహరించిన ఉమాభారతి అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. కానిస్టేబుల్ పోస్టుకి సెలెక్ట్ కాలేకపోయినా, తాను పోలీసు సిబ్బందిలోనే పనిచేస్తున్నట్లు చాటుకునేలా ఖాకీ డ్రెస్ కొనుగోలు చేసి, పలు వీఐపీ కార్యక్రమాలకు బందోబస్తు డ్యూటీలు చేసిన విషయం బయటపడింది. తెలంగాణ పోలీసు కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, పోలీసులలో పనిచేయాలనే కోరికతో ఉమాభారతి ముందుగా డ్రెస్ కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హైదరాబాదులో జరిగిన కీలక వీఐపీ కార్యక్రమాల్లో.. సచివాలయంలో జరిగిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ఖైరతాబాద్ గణెశిష్ ఉత్సవాల ఊరేగింపు వంటి ఈవెంట్లలో బందోబస్తుల పేరుతో తిరిగినట్లు వెల్లడైంది. సైబరాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కి కూడా వెళ్లి, అక్కడి క్యాంటీన్‌లో గడిపి వెళ్లిపోయిన విషయం విచారణలో బయటపడింది. అంతేకాకుండా పలు కాలేజీల్లోకి వెళ్లి 'సైబర్ క్రైమ్ అవేర్‌నెస్' పేరుతో లెక్చర్లు ఇచ్చిందని కూడా పోలీసులు గుర్తించారు. ఒక దశలో ఉమాభారతి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను ప్రశ్నించడంతో మొత్తం నకిలీ ఖాకీ డ్రామా బట్టబయలైంది. అసలు పోలీసు ఉద్యోగం లేకపోయినా, అధికారులు, సిబ్బంది తెలియకుండా వీఐపీ డ్యూటీలను కూడా ఎలా చేసిందన్న దానిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

-------

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

**మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా -అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన**






హైదరాబాద్, **నవంబర్ 22ప్రజావినికిడి:**
2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.
మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ,
సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగుణంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## సిఐఐ సమ్మిట్ తరవాత ప్రపంచంలో పెరిగిన ప్రాధాన్యం

### పెట్టుబడిదారులు ఆంధ్రా వైపు చూస్తున్నారు

### వైసిపి నేతలు ఏం మాట్లాడుతారో తెలియదు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు



అమరావతి,**నవంబర్ 22ప్రజావినికిడి:)**విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచమే మన వైపు చూస్తుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ తర్వాత ఆంధ్రపదేశ్ ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది.. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఏం మాటాడుతున్నారో వాళ్లకే తెలియటం లేదు.. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చింది.. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవు.. యువ నేత నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నాం అన్నారు. గత ఐదేళ్లు ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీ ఏం చేసిందని మంత్రి శ్రీనివాసరావు అడిగారు. అయితే, నేడు 3 లక్షలు మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొలుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా గన్నీ సంచులు తీసుకుంటే, వాళ్లకు డబ్బులను చెల్లిస్తున్నామన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి, త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయి.. అలాగే, త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు పెట్టబోతున్నారు.. రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే అన్నదాతల అకౌంట్లో సొమ్ము జమ అవుతుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు.

--------------

## ఐ-బొమ్మ రవి కేసు దర్యాప్తు చేస్తున్నసైబర్ క్రైమ్ డీసీపీ కవిత వరంగల్‌కు బదిలీ

**వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా దార కవిత బదిలీ**

హైదరాబాద్, **నవంబర్ 22ప్రజావినికిడి:**
తెలంగాణ రాష్ట్ర హోంశాఖ పోలీసు వ్యవస్థలో భారీగా బదిలీలు చేపట్టింది. తొమ్మిది మంది నాన్-కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా ఐ-బొమ్మ రవి కేసును దర్యాప్తు చేస్తున్న డీసీపీ దారా కవితను వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. ఐ-బొమ్మ రవి కేసు దర్యాప్తు కొనసాగుతుండగానే కవితను బదిలీ చేయడం గమనార్హం. హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగంలో డీసీపీగా ఉంటూ ఆమె పలు కీలక కేసులను దర్యాప్తు చేశారు.కవిత స్థానంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా అరవింద్ బాబును నియమించారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న వై.వీ.ఎస్. సుచేంద్రను హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా నియమించారు. పెద్దపల్లి డీసీపీ పీ. కరుణాకర్‌ను ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా, సైబరాబాద్ ఎస్బీ డీసీపీ బి. సాయిశ్రీని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఎస్.వీ.ఎన్. శివరాంను ఏసీబీ ఎస్పీగా, ట్రాన్స్‌కో ఎస్పీగా పని చేస్తున్న జగదీశ్వర్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగంలో కొత్త బాధ్యతలు అప్పగించారు. ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఉన్న రవీంద్రరెడ్డిని గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా బదిలీ చేశారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్‌గా ఉన్న అశోక్ కుమార్‌ని సీఐడీ ఎస్పీగా బదిలీ చేశారు.

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం





**తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఘన విజయం**

**ఆసీస్‌ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్**

**10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్**

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/55)తో పాటు స్కాట్ బోలాండ్(4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట్(3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ట్రావిస్ హెడ్ ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసి కేవలం 21 పరుగులే చేశాడు. కానీ, చివరి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ చేసే అవకాశం రావడంతో, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. హెడ్ మొదటి నుంచే వేగంగా పరుగులు చేశాడు, పెర్త్ పిచ్‌పై కష్టంగా కనిపించిన 205 పరుగుల టార్గెట్‌ను సులభతరం చేశాడు. కేవలం 36 బంతుల్లోనే హెడ్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది యాషెస్ చరిత్రలో మూడవ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డ్. ఆ తర్వాత కూడా హెడ్ ఆగకుండా కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ వేగంతో ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన వారి జాబితాలో హెడ్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఐదవ వేగవంతమైన సెంచరీ రికార్డు.ట్రావిస్ హెడ్ చేసిన ఈ సెంచరీ యాషెస్ సిరీస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. యాషెస్ సిరీస్ చరిత్రలో ఇది రెండవ అత్యంత వేగవంతమైన సెంచరీ. హెడ్ తన 69 బంతుల సెంచరీతో గిల్‌బర్ట్ జెస్సోప్ రికార్డును బద్దలు కొట్టాడు. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ కొట్టాడు. యాషెస్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మాత్రం ఆడం గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. అతను 2006-07 యాషెస్‌లో కేవలం 57 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.



# హల్దీ వేడుకలో స్మృతి మంధాన డ్యాన్స్

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన పెళ్లి సందడి మొదలైంది. రేపు (నవంబర్ 23) మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్ఛల్‌ను పెళ్లి చేసుకోబోతున్న స్మృతి మంధాన, తాజాగా జరిగిన తన హల్దీ వేడుకతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ వేడుకలో మంధాన తన భారతీయ టీమ్ మేట్స్‌తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేసింది. అంతా పసుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతూ ఆ వేడుకకు ప్రత్యేక కళ తీసుకొచ్చారు. మంధాన హల్దీ వేడుక డ్యాన్స్ ఫ్లోర్‌పై ఏకంగా ఏడుగురు భారత క్రికెట్ స్టార్లు సందడి చేశారు. షఫాలీ వర్మ, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, శివాలి షిండే, రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్ వంటి ఆటగాళ్లు అందరూ పసుపు దుస్తుల్లో వచ్చి హల్దీ థీమ్‌కు మ్యాచ్ అయ్యారు. అందరూ కలిసి ఉత్సాహంగా పెళ్లి పాటలకు డ్యాన్స్ చేస్తూ, మంధాన పెళ్లి వేడుకను పండుగలా మార్చేశారు. ఈ స్నేహం, టీమ్ స్పిరిట్ చూడముచ్చటగా ఉంది. వరల్డ్ కప్ విన్నర్ షఫాలీ వర్మ, ఈ డ్యాన్స్ వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ దానికి లడ్కీ వాలే(వధువు తరఫువారు) అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వేడుక కేవలం పసుపు వేడుక మాత్రమే కాదు, ఇదొక చిన్న క్రికెట్ రీయూనియన్ లా మారింది. ఇటీవల మహిళల వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యులుషఫాలీ, రాధా, రిచా, రేణుక, జెమీమా అందరూ కలిసి మంధాన పెళ్లి వేడుకలో పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో స్మృతి మంధాన సహచర క్రీడాకారిణి అయిన శివాలి షిండే కూడా ఈ సెలబ్రేషన్‌లో భాగమైంది. చాలా రోజుల తర్వాత పబ్లిక్‌గా కనిపించిన శ్రేయాంక పాటిల్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం అభిమానులను ఆకట్టుకుంది.స్మృతి మంధాన గురువారం రోజు తన టీమ్ మేట్స్‌తో కలిసి బాలీవుడ్ పాట సంఝో హెూ హీ గయాకు డ్యాన్స్ చేస్తూ సరదాగా తన ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫర్మ్ చేసింది. శుక్రవారం రోజు పలాష్ ముచ్ఛల్ ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో భారత్ వరల్డ్ కప్ గెలిచిన ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై మంధాన కళ్లకు గంతలు కట్టి తీసుకొచ్చి, మోకాలిపై కూర్చుని ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఆమె యస్ చెప్పింది అంటూ పలాష్ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.కాగా స్మృతి మంధాన ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో అద్భుతంగా ఆడింది. ఆమె 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్‌లో కూడా 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, భారత్ టైటిల్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించింది.



# ఎలైట్ లిస్ట్‌లో రిషభ్ పంత్



గువాహటి వేదికగా భారత్- సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ టెస్టుకు దూరం కావడం వల్ల, రిషభ్ పంత్ పగ్గాలు అందుకున్నాడు. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్‌కు టెస్టుల్లో సారథ్యం వహించిన 38వ కెప్టెన్‌గా నిలిచాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా ఎంపిక అవ్వడంపై పంత్ మాట్లాడాడు. ఇది తనకు ఓ గౌరవం అని చెప్పాడు. 'కెప్టెన్‌గా ఒకే టెస్టుకు సారథ్యం వహించడం బాగా అనిపించదు. కానీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బీసీసీఐకి కృతజ్ఞతలు. ఏ పరిస్థితుల్లో అయినా సరే జట్టును నడిపించడం గర్వకారణమే. కొన్నిసార్లు సంప్రదాయబద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం బాగుంటుంది. మరికొన్నిసార్లు కొత్తగా ట్రై చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. కానీ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడం తెలిసి ఉండాలి. ఆటను ఆస్వాదిస్తూ జట్టు కోసం నేను చేయాల్సింది వంద శాతం చేస్తా' అని పంత్ మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పేర్కొన్నాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పంత్ అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో భారత్ జట్టుకు సారథ్యం వహించిన రెండో వికెట్ కీపర్, బ్యాటర్‌గా నిలిచాడు. పంత్ కంటే ముందు మహేంద్రసింగ్ ధోనీ మాత్రమే (వికెట్ కీపర్, బ్యాటర్) టీమ్ఇండియాను టెస్టుల్లో నడిపించాడు. 100ఏళ్ల చరిత్ర ఉన్న భారత టెస్టు జట్టుకు ఈ ఇద్దరు వికెట్ కీపర్లే కెప్టెన్సీ వహించిన ఘనత అందుకున్నారు.టెస్టుల్లో అత్యధిక ప్లేయర్లు కెప్టెన్‌గా ఉన్న నాలుగో జట్టుగా భారత్ కొనసాగుతోంది. 1928లో భారత్ ఆడిన తొలి టెస్టు నుంచి ఇప్పటిదాకా జట్టుకు 38 మంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. ఈ లిస్ట్‌లో ఇంగ్లాండ్ 82 మంది కెప్టెన్లతో టాప్‌లో ఉంది.

# ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం

**● ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్: జితేష్ శర్మ**



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టీ20 టోర్నీలో టీమిండియా పోరాటం ముగిసింది. శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్లో జితేష్ శర్మ సారథ్యంలోని భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆద్యాంతం హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్.. ఆఖరికి బంగ్లాదేశ్ వశమైంది. అయితే సెమీఫైనల్లో తమ జట్టు ఓటమికి పూర్తి బాధ్యత తనదేనని కెప్టెన్ జితేష్ శర్మ తెలిపాడు. తానే మ్యాచ్‌ను ముగించాల్సిందని అభిప్రాయపడ్డాడు. తన బ్యాటింగ్ వైఫల్యంతో పాటు తప్పుడు నిర్ణయాల కారణంగానే భారత్-ఏ ఫైనల్ చేరలేకపోయిందని అంగీకరించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులు చేసింది. అనంతరం భారత్ కూడా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులే చేసింది. దాంతో సూపర్ ఓవర్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే సూపర్ ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్, చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీని బ్యాటింగ్ పంపించకుండా జితేష్ శర్మ, రమణ్‌దీప్ సింగ్, అషుతోష్ శర్మలు బరిలోకి దిగారు.సూపర్ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో జితేష్ శర్మ, అషుతోష్ శర్మలు ఔటవ్వడంతో భారత్-ఏ ఒక్క పరుగు చేయకుండానే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం సూపర్ ఓవర్‌లో రెండు వికెట్లు కోల్పోతే ఆలౌటైనట్లు. అనంతరం బంగ్లాదేశ్.. తొలి బంతికే వికెట్ కోల్పోగా.. రెండో బంతిని సుయాష్ శర్మ వైడ్ వేయడంతో విజయం లాంఛనమైంది. ఈ టోర్నీలో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్యలను సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ ఇద్దర్నీ ఆడించి ఉంటే భారత్ గెలిచేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన జితేష్ శర్మ.. వైభవ్ సూర్యవంశీని సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యత అని కూడా చెప్పాడు. 'మా జట్టులో వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య పవర్ ప్లే ఆడటంలో మాస్టర్లు. డెత్ ఓవర్లలో నాతో పాటు అషుతోష్ శర్మ, రమణ్‌దీప్‌లు భారీ షాట్లు ఆడగలరు. ఈ క్రమంలోనే సూపర్ ఓవర్ లైనప్‌ను జట్టుగా నిర్ణయించాం. కానీ ఎవర్ని ఆడించాలనే తుది నిర్ణయం మాత్రం నేను తీసుకున్నా. ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్. ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం. ఈ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. జట్టులో సీనియర్ ఆటగాడిగా నేను ఈ మ్యాచ్‌ను ముగించాల్సింది. ఈ టోర్నీలో ఎన్నో విషయాలను నేర్చుకున్నాం. ఈ కుర్రాళ్లు ఏదో ఒక రోజు భారత్‌కు ప్రపంచకప్ అందిస్తారు. ప్రతిభ విషయంలో మా కుర్రాళ్లు ఆకాశాన్ని తాకుతున్నారు. ఈ టోర్నీ వారికి నేర్చుకోవడానికి, అనుభవాన్ని గడించడానికి ఉపయోగపడింది.'అని జితేష్ శర్మ చెప్పుకొచ్చాడు.



# ట్రావిస్ హెడ్ మా ఆశలను చిదిమేశాడు

**● ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వెల్లడి**

ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్‌తోనే యాషెస్ సిరీస్‌లో శుభారంభం అందుకోలేకపోయామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ మ్యాచ్ పూర్తిగా తమ నియంత్రణలో ఉందని భావించామని, కానీ ట్రావిస్ హెడ్ తనదైన బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను లాగేసుకున్నాడని చెప్పాడు.పెర్త్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలర్లు ఆధిపత్యం చెలాయించడంతో రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో హెూరాహెూరీ తప్పదని భావించిన మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. ట్రావిస్ హెడ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ పరాజయంతో షాక్‌కు గురయ్యాను. ట్రావిస్ హెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. దూకుడుగా ఆడాడు. ఇది ఓ గొప్ప ఇన్నింగ్స్. ఆసీస్ ఆటగాళ్లు చాలా ధైర్యంగా ఆడి.. మ్యాచ్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. క్రీజులో సెట్ అయితే భారీ ఇన్నింగ్స్ ఆడేందుకు ప్రయత్నించాలి. ట్రావిస్ హెడ్ తన విధ్వంసంతో మా ఆశలను చిదిమేశాడు. ఈ పిచ్‌పై రిస్క్ తీసుకొని ఆడినవారికే ఆశించిన ఫలితం దక్కింది. ముఖ్యంగా బౌలర్లపై ఒత్తిడి తెచ్చినవారే పరుగులు చేయగలిగారు.ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసేందుకు మేం మూడు, నాలుగు ప్రణాళికలను ప్రయత్నించాం. కానీ అతను ఓ ఎక్స్‌ప్రెస్‌లా దూసుకుపోయాడు. అతన్ని ఆపడం చాలా కష్టమైంది. ఈ మ్యాచ్‌లో ఓడినా తొలి ఇన్నింగ్స్‌లో మేం బౌలింగ్ చేసిన విధానం అద్భుతంగా ఉంది. తొలి రోజు ఆటలో చాలా జరిగింది. బౌలర్లకు కలిసొచ్చింది. ఈ మ్యాచ్ పూర్తిగా మా నియంత్రణలోనే ఉందని భావించాను. కానీ అనూహ్య పరాజయం ఎదురైంది. ఈ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నా. మాకు ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఉన్నాయి. తదుపరి మ్యాచ్‌కు చాలా సమయం ఉంది. ఆ మ్యాచ్ గెలిచేందుకు శ్రమిస్తాం.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

## ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు...




ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. మరి ఈసారి హను ఎలా ప్లాన్ చేస్తున్నాడో చూడాలి.

## మహిళలు బలహీనులు కాదు..
# బలవంతులు

### నటి రష్మిక మందన్నా కామెంట్స్



ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె

# సినిమాలో ఎఐ ట్రెండ్
## మహ్మదన్ రఫీతో సోనూ నిగమ్ పాట



కృత్రిమ మేధ ఏఐ సంగీత రంగంలోనూ సరికొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తోంది. ఏఐతో ఇప్పటి వరకూ దివంగత గాయకుల గొంతులను సినిమాల్లో వినిపించారు సంగీత దర్శకులు. ఇప్పుడీ ట్రెండ్‌ను గాయకుడు సోనూ నిగమ్ లైవ్ కాన్సర్ట్‌లోకి తెచ్చారు. లైవ్‌లో ఏఐ వినియోగించి దివంగత గాయకుడు మహమ్మద్ రఫీతో కలిసి డ్యుయెట్ పాడి ఔరా అనిపించారు.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో సోనూ నిగమ్ కాన్సర్ట్ ఏర్పాటు చేశారు. అందులో రఫీకి సోనూ నిగమ్ అద్భుతమైన నివాళు లర్పించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రఫీతో గొంతుకలిపారు. స్క్రీన్‌పై రఫీ వీడియో, ఆయన గొంతు వినిపించడంతో అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఇది మరపురాని అనుభూతి' అని అభిమానులు పేర్కొనగా, 'ఏఐని సరిగ్గా ఉపయోగించారు. ఇది కొత్త ట్రెండ్' అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. 1924 డిసెంబరు 24న జన్మించిన ఆయన ఎన్నో భాషల్లో వేల పాటలు పాడి రికార్డులు సృషించారు. ఆయన బయోపిక్ తీసేందుకు బాలీవుడ్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక సోనూ నిగమ్ హిందీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ సూపర్ హిట్ సాంగ్స్‌తో అలరిస్తున్నారు.

## మోహన రాగ మ్యూజిక్ లాంచ్ చేసిన మంచుమనోజ్






టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు? సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని? ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్? యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో 'ప్యార్ మే పడిపోయా' పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన 'అంతా బాగుంటాండ్రా' పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు.అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్,
సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. మోహన రాగ అనే పేరుకు తనకూ, తన కుటుంబానికీ ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు.

# వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

### ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక వీరి కాంబోలో వచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్రతారలు నటిస్తున్న నేపథ్యంలో దీని బ్జడెట్‌పై వార్తలు వెలువడుతున్నాయి. వీరికి భారీ పారితోషికం ఇవ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రబ్జడెట్ ఏకంగా రూ.1100 కోట్లని ప్రచారం జరుగుతోంది. 2027 వేసవిలో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## పెళ్లి తర్వాత మరింత స్పీడ్..

### కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టబోతున్న కీర్తి సురేశ్





జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేశ్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతున్నారు. నటిగా ఉన్నత స్థాయిలో రాణిస్తున్న ఆమె, ఇప్పుడు దర్శకత్వం వైపు దృష్టి సారించారు. తాను సొంతంగా ఓ స్క్రిప్ట్ రాస్తున్నట్లు తాజాగా వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'రివాల్వర్ రీటా' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు.పెళ్లి తర్వాత హీరోయిన్ల కెరీర్ నెమ్మదిస్తుందనే అభిప్రాయాన్ని కీర్తి సురేశ్ పూర్తిగా మార్చేశారు. వివాహం తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాను మహానటిగా వెండితెరపై ఆవిష్కరించిన సావిత్రి కూడా దర్శకురాలు కావడం, ఇప్పుడు కీర్తి కూడా అదే బాటలో పయనించాలని అనుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నటిస్తూనే దర్శకత్వం చేయడం అంత సులభం కాకపోయినా, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాల్లోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. "ఆయనకు నటనపై ఆసక్తి లేదు, నాతో నటించే ఛాన్స్ లేదు" అని నవ్వుతూ చెప్పారు. ఇదిలా ఉండగా, ఇటీవల తనను, నటి సమంతను లక్ష్యంగా చేసుకుని వచ్చిన డీప్‌ఫేక్ వీడియోపై కీర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సైబర్ నేరాల నుంచి మహిళలను కాపాడేందుకు విదేశాల్లో ఉన్నట్లుగా మన దేశంలోనూ కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613